టతో. ఒళ్ళు. గుడ్డలు తడుస్తున్నా ..ట్క్య పెట్టకుండా. ఆయాసపడుతూ. ..నడిపిస్తూ. పరుగులాటి నడకతో

సంగా ..వ రామయ్య: అతన్ని. అతని

పె ..నికున్న ఫ్లాస్కుని చూడగానే. మనస్సు కొంత స్థిమితపడినా. అతను సైకిలు నడిపిస్తూ పరుగెత్తుకొస్తున్న వైనం మాత్రం అర్థం కాలేదు గుర్నాధానికి. రామయ్య దగ్గరకు రాగానే "ఏమయ్యా! మందుకని పంపిస్తే మాసికానికి తిరిగొస్తున్నావ్! ఏం జరిగింది? సైకిలు ట్రబులిచ్చిందా?" అంటూ తెచ్చి పెట్టుకున్న సహనంతో అడిగాడు.

"లేదండీ!"

"మరి? ఆక్సిడెంటు అయిందా!"

"లేదు సార్!"

అన్నిటికీలేదు. లేదు అంటున్నావ్! మరింతసేపు ఏం చేస్తున్నావయ్యా? నిక్షేపంలాటి సైకిలు నడిపిస్తూ ఎందుకు తగలడ్డావ్?"

"మరండీ.... మరేమో నండీ ....నాకు సైకిలండీ తొక్కడమండీ.... మరేమో.... రాదండీ.... అందుకని...."

ఆగి ఆగి నిదానంగా చిక్కుముడి విప్పాడు రామయ్య.

"ఓరి నీ అసాధ్యం కూలా! మరి ఆ విషయం ముందే ఎందుకు అఘోరించ లేదయ్యా?"

"నేను చెప్దామనుకునే లోగానే తమరు తొందర పెట్టేశారు సార్! అందుకని...."

---

## బంధం

అనుభవాల జ్ఞాపకాలలో
గుండె లోతుల అట్టడుగున
నిలచిన నీ రూపం
అస్పష్టంగా గత జన్మల
బంధాన్ని గుర్తుచేస్తుంది!
నిశ్శబ్ద నీరవ నిశీథిలో
వాన వెలిసిన ఆ రాత్రి
మరువలేని మధుర
స్మృతిగా నిలిచిపోయిందని
ఇన్ని జన్మల తరువాత
జీవితమంటే వసంతమని
నీ రాకతో మళ్ళీ తెలిసింది!

—జి. వి. బి. యస్. మూర్తి

---

# దీపావళి సిసింద్రీలు మినీ మినీ కథలు

## భుజంగరావుగారు మావూళ్ళో పేరుమోసిన లాయరు ధార్మికుడు.




చేతనైన సాయం అడిగిన వారందరకూ చేయడం ఆయన ప్రత్యేకత. మధ్య తరగతి వాళ్ళందరకూ ఆయన మంచివాడైతే. బీదా బిక్కీ ఆయన్ను దేవుడంతటి వాడంటారు. ప్రజల్లో ఇంతటి పేరున్నవాడు ఎన్నికల్లో ఎందుకు నిలబడకూడదూ అనుకున్నారు ఆయన స్వజనం. సరే. అనేక మంది ఒత్తిడి మీద ఎన్నికల్లో నిలబడ్డాడు. అందరిలా కాకుండా తాను ఎన్నికైతే హైదరాబాదు లోనే ఉండిపోకుండా. స్వగ్రామంలో ఉండి ప్రజల కష్టసుఖాలు విచారిస్తానన్నాడు. అసెంబ్లీలో గ్రామ సమస్యల మీద హడావుడి చేస్తానన్నాడు. వాగ్దానాల మూలంగానో మరి ఆయనకున్న పేరు మూలంగానో గెల్చేడు.

స్వతహాగా నిజాయితీ అయినవాడు కాబట్టి. వాగ్దానాలు నిలుపుకోవడానికి ప్రయత్నించాడు. అసెంబ్లీ సమావేశ సమయాల్లో తప్పితే వూళ్ళోనే ఉండేవాడు. కాని సమస్యలు అప్పుడే మొదలయ్యాయి. ఉద్యోగాలు వేయించమనో. సెక్రటేరియట్‌లో పనులు చేసిపెట్టమనో. వచ్చే వాళ్ళే కాకుండా. రోడ్డు మీద వేసుకున్న పశువుల పాక మునిసిపాలిటీ వాళ్లు పీకేశారనో. బిల్లు కట్టనందుకు కరెంటు కనెక్షను పీకేశారనో. కూడా వచ్చి వాకిట్లో

పాండి

కూర్చోవడం మొదలెట్టారు. పనులు జరగని వాళ్ళు ఆయన్ను గురించి నిందా ధోరణిలో మాట్లాడ్డం మొదలైంది.

పేరు పూర్తిగా పోకుండానే జాగ్రత్త పడటం మంచిదిగా. వూరుకు రావడం తగ్గించాడు. ఎలక్షన్‌లో గెలిచే పార్టీ టిక్కెట్టు సంపాయించడంలోనే ఆయన కృషి అంతా ఇప్పుడు. ఎలక్షన్లలోనో మరెప్పుడో కనిపించినపుడు మా వూరు వాళ్ళు దూరపు చుట్టం కనిపించినంత సంబరపడతారు. భుజంగ రావుగారి పిల్లలు మావూరి వాళ్ళు కాకపోయినా— వాళ్ళు వరుసగా నాలుగు సంవత్సరాలు ఇక్కడ చదువుకోలేదు మరి— వూళ్ళో చాలా మందికి ఆయన కనపడి సంవత్సరాలు గడుస్తున్నా. మావూరి దేవుడు భుజంగ రావే! ★

---

